# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - పాఠశాల విద్య
# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ
# అభ్యసన ఫలితాలు

**తరగతి : 2** **విషయం : తెలుగు**

## వినడం, మాట్లాడడం

* విభిన్న లక్ష్యాల కొరకు తన భాష / పాఠశాల భాషలను ఉపయోగిస్తూ సంభాషిస్తారు. ఉదా: విషయ పరిజ్ఞానం కొరకు ప్రశ్నించడం, తన అనుభవాలను అనుసంధానం చేసి, సంభాషిస్తారు.
* చెప్పబడుతున్న విషయం, కవిత, కథ మొదలైనవి శ్రద్ధగా విని తన భాషలో చెబుతారు / వినిపిస్తారు.
* చూసిన, విన్న విషయాలు, కథ, కవిత మొదలగు వాటి గురించి సంభాషిస్తారు. తమ ప్రతిస్పందనలు వ్యక్తపరుస్తారు.
* భాషలన్నింటికి తగిన స్థానం లభిస్తుంది. అంతేకాక ఆయా భాషల పదజాలాలు వ్యక్తీకరణల వికాసమునకు అవకాశం లభిస్తుంది.
* తమ స్వీయ జీవిత మరియు పరిసరాల ఆధారంగా తమ అనుభవాలను వివరించే సామగ్రిని, (ఉదా॥ గేయాలు,కథలు, గోడపత్రిక, ప్రకటనలు) జోడిస్తూ సంభాషణలో భాగస్వాములు అవుతారు.
* ఒక కథ లేదా గేయంను స్వంతంగా చెప్పగలుగుతారు లేదా కొనసాగించగలగుతారు.
* వరుస చిత్రాలలో ఉన్న సంఘటనలను / పాత్రలను గమనించి కథను అర్థంచేసుకొంటారు. ప్రశంసిస్తారు.

## చదవడం

* చిత్రాలలో సూక్ష్మ మరియు ప్రత్యక్ష పార్శ్వాలను నిశిత దృష్టితో పరిశీలిస్తారు.
* పాఠశాలలో మరియు బయట (పఠనాలయాలు / గ్రంథాలయాలు) తమకు నచ్చిన పుస్తకాలను స్వయంగా ఎంచుకొని చదివే ప్రయత్నం చేస్తారు.
* తనస్థాయికి తగినట్లుగా నచ్చిన కథ, బాల గేయాలు, చిత్రాలు, మొదలైన వాటిని ఆనందంగా చదివి ప్రతిస్పందిస్తారు. ప్రశ్నిస్తారు.
* తెలిసిన / తెలియని లిఖిత సామగ్రిపై ఆసక్తి చూపుతారు. వివిధ పద్ధతులలో పదాల అర్థాలను శోధిస్తారు. ఉదా: బొమ్మలను చూసి అంచనావేయడం,అక్షరాలను, గుణింత చిహ్నాలను ఉపయోగించుట, పదాలను గుర్తించుట, పూర్వానుభవాన్ని, జ్ఞానాన్ని ఉపయోగించి అంచనా వేయుట.
* ముద్రించి ఉన్న సామగ్రి నుండి అక్షరాలు, పదాలు, వాక్యాలు గుర్తిస్తారు. ఉదా: నా పేరు విమల, ఈ వాక్యము ఎక్కడ ఉన్నది. ఈ వాక్యంలో పేరు ఎక్కడ ఉన్నది? పేరులో ‘ల’ అక్షరమును గుర్తించండి.
* భాషలోని పదాలు, అక్షరాలతో ఆడుతూ, ఆనందిస్తూ, లయ, ప్రాసతో కూడిన పదాలు తయారుచేస్తారు.
* వర్ణమాలలోని అక్షరాల ఆకారాన్ని చిహ్నాలను గుర్తిస్తారు.

## వ్రాయడం

* స్వతంత్రంగా లేక ఉపాధ్యాయుల సూచనల ఆధారంగా బొమ్మలు వంకరటింకర గీతలను, అక్షరాలను రాస్తారు. అక్షరాలకు సంప్రదాయక గుణింతం, ఒత్తులు రాస్తారు.
* విన్న మరియు తమ మనస్సులోని విషయాలు తమదైన శైలిలో రకరకాలుగా బొమ్మలు / పదాలు / వాక్యాల ద్వారా (లిఖిత రూపంలో) వ్యక్తీకరిస్తారు.
* తమ జీవితం, పరిసరాల ఆధారంగా తమ అనుభవాలను రచనలో మిళితం చేస్తారు.
* తమ ఊహతో కథలను, గేయాలను పొడిగిస్తారు.

Ministry of Human Resource Development
Government of India
NCERT
విద్య మా హక్కు
సర్వశిక్షా అభియాన్